తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
8 నవంబర్ 2025
పేజీలు : 08




# జీపీ కార్యదర్శులను నియమించరూ!

- 8 గ్రామాలకు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులే దిక్కు...
- చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీకి కార్యదర్శే లేదు..
- రెండు నెలలుగా ఇన్చార్జి మండల పంచాయతీ అధికారితోనే నెట్టుకొస్తున్న వైనం...
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి... ఇన్చార్జిల పాలనతో అనేక ఇక్కట్లు...
- నూతన మండల పంచాయతీ అధికారి, కార్యదర్శులను నియమించాలి...




చెన్నారావుపేట, నవంబర్ 7 (జనం సాక్షి): గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులను నియమించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండల అభివృద్ధికి తోడ్పాటును అందించాల్సిన మండల పంచాయతీ అధికారి, గ్రామాల అభివృద్ధికి సహకరించాల్సిన పంచాయతీ కార్యదర్శులే లేకపోవడంతో గ్రామాలలోని అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు లేని చోట ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులతో అంతేకాక మండల పంచాయతీ అధికారి పోస్ట్ కూడా రెండు నెలలుగా ఖాళీగా ఉండడంతో ఇన్చార్జి మండల పంచాయతీ అధికారితోనే నెట్టు కొస్తున్నారు. ఇన్చార్జిల పాలనతో గ్రామాలలోని ప్రజలు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు.వెంటనే గ్రామాలలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల స్థానాల్లో నూతన పంచాయతీ కార్యదర్శులను నియమించాలని అలాగే మండల పంచాయతీ అధికారి స్థానాన్ని భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు.

### మేజర్ గ్రామపంచాయతీలకు కార్యదర్శులే లేరు....

చెన్నారావుపేట మండలంలో 30 గ్రామాలు ఉన్నాయి. ఇందులో 16 చింతల తండా, అమీనాబాద్, అమృతండా, చెరుకొమ్ము తండా, జల్లి, కోనాపురం గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులే లేరు. భోజేరువు, సూర్యాపేట తండా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రసూతి సెలవులో వెళ్లారు. ఈ స్థానాల్లో ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులను గ్రామాలకు నియమించారు. 16 చింతల తండాకు పుల్లయ్య బోడు తండా కార్యదర్శి మహేష్, అమీనాబాద్ గ్రామానికి పత్తి నాయక్ తండ పంచాయతీ కార్యదర్శి నిట్టు, అమృతండాకు ధర్మ తండా పంచాయతీ కార్యదర్శి శ్యామ్, చెరువు కొమ్ము తండాకు బోడ మాణిక్యం తండా పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, జల్లి గ్రామానికి ఎల్లయ్య గూడెం పంచాయతీ కార్యదర్శి అవినాష్, కోనాపురంకు శంకరం తండా పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులుగా విధులను నిర్వర్తిస్తున్నారు. బొజేరువు పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యం ప్రసూతి సెలవులో వెళ్ళగా పాపయ్యపేట పంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు, సూర్యాపేట తండా పంచాయతీ కార్యదర్శి ఉష ప్రసూతి సెలవులో వెళ్ళగా జోజిపేట నారాయణ తండా పంచాయతీ కార్యదర్శి నరసింహారాములు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిగా విధులను నిర్వర్తిస్తున్నారు. చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డికి ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం రావడంతో చెన్నారావుపేటకు ఖాళీ ఏర్పడింది. మేజర్ గ్రామపంచాయతీ అయిన చెన్నారావుపేటకు ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శిని గాని ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించలేదు. అలాగే మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న శ్రీధర్ రాజు దీర్ఘకాలిక సెలవు పై వెళ్లారు. గత రెండు నెలలుగా నర్సంపేట మండల పంచాయతీ అధికారి రామ్మోహన్ కు ఇన్చార్జి మిగతా 10లో..



# 'వందేమాతరం' సామూహిక గీతాలాపన

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి) :** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యావత్ భారతాన్ని ఏకం చేసిన 'వందేమాతరం'

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 7, (జనంసాక్షి) :** యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ. పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల్లో జిరాక్స్‌ల పేరుతో దోపిడీ

- జిరాక్స్ ల కోసం వచ్చేవారికి జేబులకు చిల్లులే..
- ఇదేంటని ప్రశ్నిస్తే తీసుకుంటే తీసుకో లేకుంటే లేదు అంటూ దురుసు సమాధానం
- మీసేవ కేంద్రాల దోపిడిని అదుపు చేయడంలో అధికారులు విఫలం?




**మంగపేట నవంబర్ 07(జనంసాక్షి) :** ప్రజల అవసరాలే వారికి అవకాశంగా మారడంతో రోజురోజుకు మీసేవ కేంద్రాల నిర్వాహకుల ఆగడాలు తారాస్థాయికి చేరుతున్నాయంటూ ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రల నిర్వాహకులు కొంతమంది తమ వైఖరి మార్చుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల ప్రజలు తమ ఆవేదనలను వ్యక్తపరుస్తున్నారు. మీసేవ కేంద్రాల్లో జిరాక్స్ ల కోసం వెళ్తే తమకు ఇష్టం వచ్చిన రేట్లను చెప్పడం జరుగుతుందని ఇంత రేటు ఏంటని ప్రశ్నిస్తే జిరాక్స్ తీసుకుంటే తీసుకో లేదంటే వెళ్ళిపో అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారు అంటూ ప్రజలు నిర్వాహకుల వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తిని వెల్లడించినట్లు తెలిపారు. మీసేవ కేంద్రాలపై ఫిర్యాదులు అందినప్పుడే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు పరిశీలించి ఎటువంటి చర్యలు తీసుకోకుండానే చేతులు దులుపుకుంటూ వెళ్లిపోతున్నారని ప్రజలు తీవ్రంగా అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటి వరకు చాలా సందర్భాల్లో మీసేవ కేంద్రాల నిర్వహకులపై పలుమార్లు దినపత్రికల ద్వారా తెలిపిన కూడా సంబంధిత జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు తూతూ మంత్రంగా తనిఖీ లు నిర్వహించి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వెళ్లిపోవడం ఏంటి అని బహిర్గతంగానే ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు పలుమార్లు మీసేవ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించిన సమయాల్లో ధరల పట్టికను బహిర్గతంగా అందరి కనిపించేలాగా ఏర్పాటు చేయాలని ఆదేశించిన నేటి వరకు కూడా కొన్ని మీసేవ కేంద్రాల్లో కనిపించడం లేదని ఈ విషయంపై అధికారులు చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు ఆరోపించారు.

### మీసేవ కేంద్రాల నిర్వాహకుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం : గుగ్గిళ్ళ సురేష్ మాదిగ



ప్రజల అవసరాలు, అమాయకత్వాలను ఆసరాగా చేసుకుని జిరాక్సుల పేరుతో మీసేవ నిర్వాహకులు చేస్తున్న నిలువు దోపిడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు గుగ్గిళ్ళ సురేష్ తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూళ్లు చేస్తున్నారని మరల జిరాక్సుల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం హేయమైన చర్య అని తనిఖీల పేరుతో అధికారులు చర్యలు చేపట్టకుండా చేతులు దులుపుకుంటూ వెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన



**జనగామ ప్రతినిధి, నవంబర్ 7 (జనంసాక్షి):** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు అధికారులు ,వ్యాపారులు హమాలీలు ,దడువాయిలు అందరి సమక్షంలో ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతాలాపన ఘనంగా నిరహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,ఏఎంసీ సూపర్వైజర్ బోట్ల శ్రీనివాస్,వ్యాపారులు శర్వారాల ఉపేందర్,రమేష్, హమాలీ సంఘం నాయకులు రాజు,వీరస్వామి,సోమయ్య, ఐలయ్య, ఇతర హమాలీలు, దాదువాయి నాయకులు మధు, రాజు, ఏఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావు తండ్రి దశదిన కార్యక్రమంలో కేటీఆర్, వీసం భరత్ రెడ్డి పాల్గొన్నారు



**గణపురం నవంబర్ 07 (జనంసాక్షి):** మాజీ మంత్రి వర్యులు,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రిమరణించగా గారు కీ.శే.సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా శుక్రవారం హైదరాబద్ లోని ఓం కన్వెన్షనల్ హాల్‌లో జరిగిన దశదిన కార్యక్రంలో చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులుఅర్పించి తమ ప్రగాడ సానుభూతి తెలిపిన కెటిఆర్ సేన భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టి సీనియర్ నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు, యూత్ నాయకులు పిట్టల చందు ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కివి పాఠశాలలో ఘనంగా వందేమాతర 150వ దినోత్సవ వేడుకలు




**వరంగల్ ఈస్ట్, నవంబర్ 07 (జనంసాక్షి):** వందేమాతరం రచించబడి ఆలపించబడి శుక్రవారంకి 150 సంవత్సరాలు అయినందున ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు కరీమాబాదులోని కివి పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం మరియు పాఠశాల పరిసర ప్రాంతాల వాళ్ళు అందరూ కలిసి ఉదయం 10 గంటలకి వందేమాతర గీతాన్ని కలసికట్టుగా ఆలపించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు సొంత కలిసి 150 అక్షరాల ఆకారంలో కూర్చొని తమ దేశాభిమానాన్ని చాటుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం ,స్థానికులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను బాధితులను ఆదుకోవాలి : చాడ వెంకటరెడ్డి

- దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్
- దేశానికి కేరళ ఆదర్శం
- సిపిఐ వందేళ్ల ఉత్సవాలను జయప్రదం చేయండి
- సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి నవంబర్ 07(జనంసాక్షి):** మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో విపరీత నష్టం సంభవించిందని ముఖ్యంగా భీమదేవరపల్లి మండల ంలో ప్రాణనష్టం,పశు సంపద, పంటలు,ఆస్తి, రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.జరిగిన నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి బాధితులందరికీ తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ చాడ వెంకటరెడ్డి,తుపాను ప్రభావంతో దేవాదుల ప్రాజెక్టు దెబ్బతిన్నందున దానిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్తపల్లి గ్రామంలో వరదల కారణంగా ప్రాణం కోల్పోయిన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషి యా కాకుండా రూ.25 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు పేరుకుపోవడంతో పంటలు నష్టపోయాయని, ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.10 వేల పరిహారం సరిపోదని, ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఆయన అన్నారు.పశు సంపద నష్టం, ఇళ్లు కోల్పోయిన వారికి తగిన పరిహారం అందించి ఇందిరమ్మ ఇళ్లు కట్టివ్వాలని కోరారు.ఇలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**- దేశానికి కేరళ ఆదర్శం:** పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందని చాడ వెంకటరెడ్డి అన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు సుపరిపాలనలోనూ కేరళ దేశంలో ముందంజలో ఉందని, కమ్యూనిస్టు పాలన ఉంటే ఏమిటో కేరళ నిరూపించిందని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ పార్టీ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్సు జాత జరగనున్నట్లు తెలిపారు.పార్టీ 1925 డిసెంబర్ 26న స్థాపించబడి దేశ స్వాతంత్ర్యం,ప్రజా హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించిందని పేర్కొన్నారు. బస్సు జాత నవంబర్ 18న భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చేరుకొని అక్కడి నుంచి హనుమకొండ జిల్లాలో పర్యటించి 19న పరకాలలో ముగించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లనుందని తెలిపారు. పార్టీ,ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు ఉట్కూరి రాములు,కర్రె లక్ష్మణ్, ఎన్.ఎ.స్టాలిన్,రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామచంద్ర రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి అదరి రమేష్,చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలు మరింత సులభతరం : శరత్ కుమార్

### తిమ్మంపేటలో కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రారంభం



**మంగపేట నవంబర్ 07 (జనంసాక్షి):** మండల పరిధిలోగల యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు తమ బ్యాంకు సేవలు మరింత సులభతరం కావడం కోసం కస్టమర్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించడం జరుగుతుందని సర్వీస్ సెంటర్ ల ద్వారా ఖాతా దారులకు సేవలను పొందవచ్చని యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని తిమ్మంపేట గ్రామంలో అదే గ్రామానికి చెందిన అప్పని సంధ్యరాణి ( బ్యాంకు మిత్ర) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాగ్నెట్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ విశాల్ హాజరయ్యారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్ సెంటర్ ద్వారా ఖాతాదారులకు కొత్త ఎస్ బిఅకౌంట్లు, నగదు విత్ డ్రా, డిపాజిట్ వంటి సేవలు అలాగే పొదుపు గ్రూపులకు సంబంధించిన నగదులను, నగదు బదిలీలను, ఆధార్ కార్డుతో నగదు విత్ డ్రా, ఏటీఎం కార్డులతో నగదును పొందే సేవలను విని యోగించుకోవచ్చని వారు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కన్సల్టెన్సీ ఎగ్జిక్యూటివ్ చిరంజీవి, ఐకెపి సిసి సత్యనారాయణ, వివోఏరాణి, ఎస్కె ఆరిఫా గ్రామస్తులు అప్పని సతీష్, చిల్లమర్రి లక్ష్మయ్య, దంతెనపల్లి లక్ష్మీ నరసయ్య, కటుకోజు సదానందాచార్యులు,గుడెజోగేశ్వరరావు, నన్నేపోయిన పుల్లయ్యలు పాల్గొన్నారు.

## వందేమాతరం స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ

**బోథ్, నవంబర్ 07(జనంసాక్షి):** వందేమాతరం స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ అని బోథ్ ఎంపిడిఓ రమేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వందేమాతరం అంటే తల్లి నేను నీకు నమస్కరిస్తున్నాను అని అర్థం అని మన మాతృభూమికి అంకితమైన ఈ గీతం భారత స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందన్నారు. అలాగే బోథ్ పోలీస్ స్టేషన్,తహసిల్దార్,వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

### మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం కే.రాజన్న




**నిర్మల్ బ్యూరో, నవంబర్ 07,(జనంసాక్షి):** సారంగాపూర్ మండలంలోని ఆలూర్ ఎక్స్‌రోడ్‌లోని బీడీ ఫ్యాక్టరీ వద్ద సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ, కమ్యూనిస్టు ఉద్యమం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలు ప్రజాస్వామ్య, సోషలిస్టు భారత నిర్మాణానికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కులమత రాజకీయాలతో ప్రజలను విభజిస్తోందని, రైతులు-కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు స్పందించట్లేదని విమర్శించారు.అమరుల ఆశయాల సాధనకై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు సాయన్న, శ్రీనివాస్, రమేష్, గంగాధర్, నారాయణ, పాల్గొన్నారు.

## శ్రీ మహా అడెల్లి పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సారంగాపూర్, నవంబర్ 7 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నేతలకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వర్ రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

### బహుజన సంక్షేమ సంఘం డిమాండ్



**శాయంపేట, నవంబర్ 7 (జనంసాక్షి):** శాయంపేట మండలం ను నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని బహుజన సంక్షేమ సంఘం (ఆధ్వర్యంలో అం బేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలం ను నియోజకవర్గంగా 1978లో ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపుగా 30 సంవత్సరాలుగా వివిధ పార్టీల నాయకు లు ఎమ్మెల్యేలుగా కొనసాగారని తెలిపారు. శాయంపేట మండలం నియోజక వర్గం గా ఉన్న సమయం లో సుమారుగా 120 గ్రామాలతో వివిధ మండలాల నియోజకవర్గాల గ్రామాలను కలుపుకొని ఉండేదని అన్నారు. శాయంపేట మండలం చరిత్ర కలిగిన ప్రాంతం అని చరిత్రలో ప్రత్యేక స్థాన ం ఉందని అన్నారు. శాయంపేట మండలం నియోజకవర్గంగా ఉన్నప్పుడు అభి వృద్ధికి దగ్గరవుతున్న క్రమంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిలిమిటేషన్ లో భాగంగా శాయంపేట మండలాన్ని నియోజకవర్గం ను తొలగించి, భూపాలపల్లి మండలంను కొత్త నియోజకవర్గంగా చేసి శాయంపేట మండలాన్ని అందులో కలిపారని వాపోయారు. అప్పటి రాజకీయ నాయకుల కుట్రలో భాగంగా ఈ సమస్య వచ్చిందని తెలిపారు. నియోజకవర్గం శాయంపేట నుండి దూరం అవ్వడం మూలంగా అభివృద్ధి లేక దయనీయ పరిస్థితిలో ఉందని వాపో యారు. కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరంలో నియోజకవర్గాల పున ర్వ్యవ స్థీకరణ చేసే ఆలోచనలో ఉన్నందున తప్పకుండా శాయంపేట మండ లాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల శాయంపేట మండలంలోని వివిధ రకాల పార్టీల నాయకులను ,ప్రజాసంఘాలను, విద్యార్థి సంఘాలను సబ్బండ వర్గాల ను ఏకం చేసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల్ల దేవయ్య, సుమన్, పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను ఎదుర్కోవడం కోసం కిశోర బాలికల సంఘాలు

### – జెండర్ స్పెషలిస్ట్ హర్షిత




**చెన్నారావుపేట, నవంబర్ 7(జనంసాక్షి):** గ్రామాలలో బాల్య వివాహాలను ఎదుర్కోవడం కోసం కిశోర బాలికల సంఘాలు ఎంతగానో తోడ్పాటును అంది స్తాయని జెండర్ స్పెషలిస్ట్ హర్షిత అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో సహకారంతో శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవ గాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో బాల్యవివాహాలను నిషేధించడంలో కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయడం మూలంగా ఎంతో ఉపయోగకరమన్నారు. కిశోర బాలికల సంఘాలు ఏ విధంగా పనిచేయాలి అనే విషయాలపై వివరించారు.గ్రామాలలో బాల్యవి వాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియ జేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930 గురించి అవగాహన కల్పించారు. బాలల పరిరక్షణ విభాగం నుండి శ్వేత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి మాట్లాడుతూ పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. కొన్ని వాస్తవిక సంఘ టనల గురించి వివరించారు. షేర్ ఎన్జీవో నుండి ప్రశాంతి చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ గురించి వివరించి పిల్లల భద్రత గురించి తెలిపారు. అనంతరం బాల్య వివా హాల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం బాల్యవివాహాలకు సంబం ధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం తిలక్ కుమార్, సీసీలు కట్టయ్య, క్లస్టర్ కోఆర్డినేటర్స్, బాలికలు, పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగాఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో డిజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం శ్రీనివాస్ పాల్గొనగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో ఒక సంవత్సర కాలం పాటు నిర్వహించే కార్యక్రమాల అన్నింటిలో వందేమాతర గీతాన్ని ఆలపించడం జరుగుతుందని అందులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగిందని అన్నారు.1875 నవంబర్ 7న జరిగిన అక్షయ నవమి శుభ సందర్భంగా బంకించంద్ర ఛటర్జీ జాతీయ గీతం వందేమాతరం రాశారని,భారతదేశం యొక్క ఐక్యత,ఆత్మగౌరవం యొక్క మేల్కొ లుపు స్ఫూర్తికి వందేమాతరం గీతం కవితాత్మక వ్యక్తీకరణను ఇచ్చిందని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అధికారిక వేడుకలు, ప్రజా కార్యక్రమాలు,విద్యా సంస్థలలో వందేమాతరం గీతం ప్రత్యేక గౌరవ స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,అధికారుల సంఘం ట్రెజరర్ పద్మ,డిజిఎంలు రాజన్న,హరి నారాయణ,విజయ్ కుమార్,ఏరియా సర్వే అధికారి నర్సింగరావు,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వందేమాతరం కార్యక్రమం

**బచ్చన్నపేట నవంబరు 7 (జనంసాక్షి):** వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకునే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మో డీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్ర వారం వందేమాతరం గీతం గురించి వివరిస్తూ ప్రోగ్రాం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన. సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్స్ సెల్లా, డాక్టర్ అరుణ,డాక్టర్ ఉమా, డాక్టర్ ఆదిలక్ష్మి. డాక్టర్ ప్రసన్న కృష్ణ, డాక్టర్ కాంతి స్వరూప్, సూపర్వైజర్ జిలాని. ఫార్మసిస్ట్ శ్రీనివాస్. సుకన్య పాల్గొన్నారు.

## వందేమాతరం గీతం ఒక సంకల్పం

**తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్**

**బోథ్, నవంబర్ 07 (జనంసాక్షి):** వందేమాతరం గీతం ప్రతి ఒక్కరికి సంకల్పం లాంటిదని సొనల తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు..శు క్రవారం తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతరం 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా గీతాన్ని ఆలపించారు.వందేమాతరం మనల్ని పురాతన ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని తెలిపారు.అలాగే వివిధ పాఠశాల కళాశాలలో వందేమా తరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయ కులు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సామూహిక వందేమాతర గీతాలాపన



**నడికూడ, నవంబర్ 7 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలం లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చా సుదర్శన్ జండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయులు అందరూ జాతీయ పతాకం చేతబట్టుకొని మాతరం మాతరం వందేమాతరం అంటూ చర్లపల్లి గ్రామం లోని వాడ వాడల తిరిగి గ్రామ మధ్యలో గ్రామస్తులు,విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి గీతం అని,150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంవత్సరం మొత్తం ఉత్సవ వేడుకలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు కుమార్ ,పుల్లూరి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**శాయంపేట ,నవంబర్ 7 (జనంసాక్షి):** మండలంలోని జోగంపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశువైద్యాధికారి సుని ల్ , ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 105 తెల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయటం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి అనిఫా మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందు జాగ్రత్తగా రైతులు నివారణకు టీకాలు వేసుకొని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త పడాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, రవి ,సదానందం , గ్రామ రైతులు ఏదుల గంగయ్య, లక్కం రవీందర్, గోరంటల ఓదెలు, కత్మండి శంకరయ్య, ఈజీగిరి రవి ,గోరంటల సాంబయ్య, పల్లెబో యిన రఘు, కౌటం ప్రభాకర్ ,మారబోయిన మల్లయ్య, చెక్క కొమురయ్య, నవయుగ సొసైటీ డైరెక్టర్ లక్కం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు



**శాయంపేట ,నవంబర్ 7 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని కాట్ర పల్లి గ్రామంలోని సియస్ఐ బిజెయం ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పా ండెంట్ రెవరెండ్ జూన్ చెరియన్ మరియు ప్రిన్సిపాల్డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపా ధ్యాయులు అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. తదనంతరం వందేమాతరం గూర్చిన పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించి ,పిల్లలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ వేడుకల్లో ఉపాధ్యా యులు రాజు నాయక్, రాజన్న, సత్యం, ప్రవళిక, బిజయ్, శైలజ, జెస్విన్, మౌన్యా, లిబీ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

## ఎంపీడీవో వేదవతి



**పాలకుర్తి, నవంబర్ 07(జనంసాక్షి)** గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఎంపీడీవో వర్కల వేదవతి శుక్రవారం మండలంలోని తీగారం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వీది దీపాల ఏర్పాటు గురించి, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం గురించి ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని సూచించారు. అదే విధంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శి ంచారు. అయితే ఆంగన్వాడీ కేంద్రంలో టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేయడంతో ఆయా నే అన్ని తానై చూసుకుంటుంది. చిన్నారి పిల్లకు సరైన ఆహారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో 76 ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయితే ఆందులో 34 ఇళ్లకు ముగ్గులు పోసి నిర్మాణాలు చేపడుతున్నారు. వాటిలో స్లాబ్ లెవలకు వచ్చిన 11 ఇళ్లకు రూ. 4 లక్షల చొప్పున బిల్లులు వచ్చాయని లబ్దిదారులు ఎంపీడీవోకు తెలిపారు. ఆమె వెంట హౌసింగ్ ఏఈ రోహిత్, పంచాయతీ కార్యదర్శి బక్క మహేశ్ ఉన్నారు.

## కోట్లాది మందిని ఏకం చేసిన, వందేమాతరానికి 150,ఏళ్ళు



**పెంచికల్ పేట్ నవంబర్ 7.(జనంసాక్షి ),** స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని, రగిలించిన గీతం, 'వందేమాతరం' వంబర్ 7,2025,నాటికీ 150,సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా, మండలంములోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయల్లో, శుక్రవారం రోజున, ఎంపీడీఓ ఆల్బర్ట్, ఆధ్వర్యంలో జాతీయ గేయాన్ని ఆలపించడం జరిగిందని, అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, బంకీం చంద్ర చటర్జీ, రచించిన జాతీయ గేయం, వందేమాతరం, 1875,నవంబర్ 7న,అక్షయ నవమి పర్వదినం సందర్బంగా, దీనిని రచించినట్లు, అయన తెలిపారు. 1950జనవరి, 24,న రాజ్యాంగ సభ అధ్యక్షుడు, డా,, రాజేంద్రప్రసాద్, 'వందేమాతరం' స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోసించ్చిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం, జనగణమన లో, సమానంగా, వందేమాతరానికి గౌరవం ఇచ్చారాని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, సతీష్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఐకేపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు పెళ్లికి

## పెద్దన్నల : కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట నవంబర్ 7 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పసుల కనకయ్య రేణుక కూతురు నికిత నవీన్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికి ఐదువేల రూపాయలు సాయం అందించిన సామాజిక కార్యకర్త. గ్రామ ఆపద్బాంధవుడు కోడూరు శివకుమార్ గౌడ్.పెళ్లికి హాజరైన వారిలో మాజీ ఎంపిటిసి మల్గ సిద్ధిరాములు.శ్రీధర్.కుందారపు శంకరయ్య. తెలు శ్రీనివాస్.కొండి ఉప్పల్ రెడ్డి. పసుల కమలాకర్ .తేలు కిష్టయ్య.పసుల కృష్ణ. పిట్టల బాలరాజు. పసుల రమేష్ .డాక్టర్ వెంకటేశం.ఏనుగుల రమేష్.కుందారం దశరథ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సోమేశ్వర ఆలయ ఈవో గా లక్ష్మీ ప్రసన్న



**పాలకుర్తి, నవంబర్ 07 (జనంసాక్షి)** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ ఈవోగా భాగం లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం లక్ష్మీ ప్రసన్న లింగాల ఘణపురం మండలం నవాబుపేట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటి వరకు పని. ఈవో సల్వాది మోహన్ బాబు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఇన్చార్జి ఈవోగా, శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఈవోగా పని చేశారు.

# పేదలకు ఆరోగ్యరీత్యా ఆర్థిక సహాయం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

**నాగపురి కిరణ్ కుమార్ గౌడ్. నూకల బాల్ రెడ్డి**



**బచ్చన్నపేట నవంబర్ 7 ( జనం సాక్షి):** పేద ప్రజలకు ఆరోగ్యరీత్యా ఖర్చు అయ్యే డబ్బులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్నది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి రావిశెట్టి కిషన్ కు , అనారోగ్యంతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 60 వేల రూపాయలను మంజూరు చేయించి ఇట్టి మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జయా మల్లేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షులు ఎద్దునూర్ రవీందర్ ,బచ్చన్నపేట మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, జనగామ జిల్లా మాజీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రా హనుమంత రెడ్డి, యూత్ నాయకులు బాల్నే నరేష్,లింగాల రాజేందర్ రెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, ఉదయ్, బాబు తదితరులు పాల్గొన్నారు

# రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 07 ( జనం సాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం సబ్సిడీతో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్ర మంలో భాగంగా చిల్పూర్ మండలం, మల్లన్నగండి రిజర్వాయర్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి శుక్రవారం చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముదిరాజ్ సమాజాన్ని ఆర్థికంగా బలపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అందుకే రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టాండం జరిగింద న్నారు. రాజకీయాలు పక్కనబెట్టి అందరూ ఏకతాటి పై ఉండి ఉపాధిని సృష్టించుకోవాలి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మత్స్యసంపదలో ముందంజలో ఉందని, 320 చెరువులు, 7 రిజర్వాయర్లు ఈ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులంద రికీ అందుబాటులో ఉన్న రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకాన్ని విస్తృతంగా చేపడతాం అని స్పష్టం చేశారు. మల్లన్నగండి రిజర్వాయర్‌కు వచ్చే రెండు వైపులా 32.60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, రాపోలు మధుసూదన్ రెడ్డి, శివ చరణ్ రెడ్డి, నీల రాజు,రూప్లా నాయక్, సంజీవ, రంగు రమేష్, పోలెపల్లి రంజిత్ రెడ్డి, వడెపల్లి రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ వన్ కాలనీ స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వారి పై చర్యలేవి



**చెన్నారావుపేట, నవంబర్ 7(జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామంలోని నంబర్ వన్ కాలనీ శివారులో ఉన్న స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైతే ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదని నంబర్ వన్ కాలనీవాసులు ఆరోపించారు. శుక్రవారం నంబర్ వన్ కాలనీకి చెందిన గ్రామ పెద్దలు, కాలనీవాసులు ఏర్పాటుచేసిన సమావేశంలో నంబర్ వన్ కాలనీ గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల క్రితం చెన్నారావుపేట గ్రామంలోని నంబర్ వన్ కాలనీని కలెక్టర్ ఫార్మింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కాలనీ ప్రజలకు ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల 13 గుంటల చొప్పున భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు వ్యవసాయం చేస్తూ జీవించుకుంటూ అదే ప్రభుత్వం కేటాయించిన స్మశాన వాటిక స్థలం అందాజ ఐదు ఎకరాల భూమిని చెన్నారావుపేట గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారన్నారు. గత 50 సంవత్సరాల నుండి మా పూర్వీకులు ఎవరు చనిపోయిన అట్టి స్థలంలోనే ఖననం చేసేవాళ్లమన్నారు.సమాధులను తొలగించి అక్రమంగా స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై గతంలో రెవెన్యూ అధికారులకు తెలుపగా వారు వచ్చి స్థలాన్ని పరిశీలించి సర్వే చేసి కాలనీవాసులకు కేటాయిస్తామని చెప్పి ఇప్పటివరకు కేటాయించలేదన్నారు. ఇట్టి విషయమై గత నాలుగు నెలల క్రితం స్థానిక తహశీల్దార్ కు తెలుపగా వారం రోజులలో పరిష్కారం చూపుతాఅని చెప్పి నేటికి నాలుగు నెలలు గడుస్తున్నా మాకు ఎలాంటి పరిష్కారం చూపడం లేదన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ వద్దకు వెళ్లి అడగగా సోమవారం రండి అని మళ్లీ కాలయాపన చేయడం జరిగిందన్నారు. సోమవారం వరకు స్మశాన వాటిక స్థలం పై రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపకపోతే తదుపరి రోజు నుండి గ్రామ ప్రజల అందరితో కలిసి రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా, రరాస్తారోకో కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొంకటి రమేష్, కన్నం ప్రభాకర్, కేశపాక ఏలియా, బర్ల స్వామి, సాదు నర్సింగరావు, బొమ్మకంటి రాజు, ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు ఆకులపల్లి ఉప్పలయ్య, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, కొంకటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా వస్తువుల పంపిణి

**మహబూబాబాద్ ,నవంబర్ 07 (జనంసాక్షి):** ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి పాఠశాల నందు కీర్తిశేషులు చౌడవరపు వెంకటేశ్వర్లు జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి సతీమణి సుమలత , కుమారుడు సాయి కృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షత వహించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు , వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగింది. వారికి పాఠశాల తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థి కీర్తిశేషులు చౌడవరపు వెంకటేశ్వర్లు క్రీడలు మరియు చదువుకునే పిల్లలు అంటే వారికి చాలా ఇష్టం అని, ఆ కారణం చేత వారి కుటుంబ సభ్యులు వారి ఆశయాలను కొనసాగించాలని పాఠశాల విద్యార్థి విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించడం జరిగినది విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి చూపాలని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలంటే ఆరోగ్యకరమైన ఆటలు అవసరం అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మంచాల రాధాకృష్ణ, మంచాల విజయలక్ష్మి, పూజిత, నాగేంద్రబాబు వారి స్నేహితులు చిరంజీవి, చీరక ఉపేందర్ రెడ్డి, నీలం రమేష్ మరియు గ్రామస్తులు సాబాది మంజుల , పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి, రాధిక, సువర్ణ, శ్రీజ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన పంచాయతీ అధికారిగా మార్గవి రెడ్డి



**నడికూడ, నవంబర్ 7 (జనంసాక్షి):** నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) గా శుక్రవారం రోజున పి.మార్గవి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి బక్కి నవీన్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్ సరోజన, కంప్యూటర్ ఆపరేటర్స్ ఆసిఫ్ ఖాన్, సాగర్,కార్యాలయ సిబ్బందిప్రవీణ్, సాయికృష్ణ, అభిరామ్, మండల పంచాయతీ అధికారినీ శాలువాతో సన్మానించారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- కోతులు, కుక్కల బారి నుండి పంటలను, ప్రజలను కాపాడాలి
- ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్




**చెన్నారావుపేట, నవంబర్ 7(జనంసాక్షి):** గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కోతుల బారి నుండి ప్రజలను, పంటలను కాపాడాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట వెంకట శివానంద్ కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అలాగే గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. రోడ్లు, సైడ్ కాలువలు, వీధిలైట్లు, స్మశాన వాటికలు, విలేజ్ పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయని దోమల మందు పిచికారి చేయించాలని సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే గ్రామాలలో కోతులు, కుక్కలు, విపరీతంగా ఉన్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అలాగే కోతుల వల్ల పంట చేలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.వెంటనే గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా వందేమాతరం వార్షికోత్సవ వేడుకలు

**పరకాల, నవంబర్ 7 (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజున వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కొరకు శాంతియుత పోరాటంలో ప్రధాన అస్త్రంగా నిలిచిన గొప్ప గేయం వందేమాతర గీతం అని, ఐక్యత, దేశభక్తి తో ప్రతి ఒక్కరు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేషనల్ అడ్వెంచర్ క్యాంప్ ట్రేనింగ్‌కి ఎంపికైన గురుకుల విద్యార్థిని




**వరంగల్ ఈస్ట్, నవంబర్ 07 (జనంసాక్షి):** సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ వరంగల్ తూర్పు డిగ్రి కళాశాల లో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుచున్న నందిని కళాశాలలోని నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస) విభాగం వారి సౌజన్యంతో జాతీ య స్థాయి సాహస శిబిరానికి ఎంపికయ్యారు . ఈ శిక్షణ శిబిరం హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలీ వద్ద అటల్ బిహారీ వాజపేయి ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ మౌంటనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్‌లో పది రోజులపాటు జరగనుంది .కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు అబ్బా యిలు , ఐదుగురు అమ్మాయిలు మాత్రమే ఎంపికయ్యారు. వారిలో నందిని ఒకరు.నందిని తన చురుకుదనం, శారీరక సామర్థ్యం, , నాయకత్వ నైపుణ్యాలతో ప్రత్యేకంగా నిలిచిందనీ. ఆమె ఈ శిబిరంలో పాల్గొనడం ద్వారా సాహ సక్రీడలు, పర్వతారోహణ, శారీరక సామర్థ్యం, మరియు జట్టు మనో భావాలపై విలువైన అనుభవాన్ని పొందనుం దని,ఈ విజయం నంది నికే కాకుండా కళాశాలకు కూడా గర్వకారణ మని కళాశాల ప్రిన్సిప ల్ డా.రాధిక తెలియజేయగా వైస్ ప్రిన్సిపల్ ,వ్యాయామ అధ్యా పకురాలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు ,ఇతర అధ్యాపక బృందం నందినిని అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ పార్టీ అధ్యక్షుడు

**పర్వతగిరి నవంబర్ 7 (జనంసాక్షి):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగ రాజు ఆదేశాల మేరకు జమల్ పురం రైతులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారం భించిన జమల్పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ఈ సందర్భంగా జున్ను కనకయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కొనుగోలు ఐకెపి కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ప్రవేటు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ లచ్చు నాయక్ భానోత్ వెంకన్న పిడుగు సాయిలు గోదారి వీరన్న దుడ్డు రాజు బాలరాజు గోదారి యాక య్య పిడుగు రమేష్ బండి సంతోష్ బండి రమేష్ బండి దేవేందర్ పిడుగు రాంబాబు గోపరాజు సంపత్ గోదారి దేవేందర్ గోదారి మోహన్ గడ్డం మల్లయ్య బోయిన్ రవి పిడుగు కుమారి ,కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు , పాల్గొన్నారు.

## నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం ఆలాపన




**నస్పూర్ (జనంసాక్షి):**వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్బులో శుక్రవారం పాత్రికేయులు వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూపతి రవి,ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతర గీతం జాతిని ఏకం చేసి పోరాట స్ఫూర్తిని నింపిందని,స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గీతాన్ని జాతీయ గేయంగా అమలుపర్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు భాస్కర్ల రాజేశం,ఉపాధ్యక్షులు రాములు,మైదం రామకృష్ణ,ఆర్థిక కార్యదర్శి కే.నారాయణరెడ్డి,సంయుక్త కార్యదర్శి వేల్పుల మల్లేష్,కార్యనిర్వాహక సభ్యుడు తలారి సమ్మయ్య, సీనియర్ పాత్రికేయుడు బియ్యాల రాజకుమార్,పాదం నర్సయ్య, పురుషోత్తం ,దాసరి నరేందర్,సతీష్ పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతిరూపం కురవి ఎస్.ఐ సతీష్

**కురవి, నవంబర్ 07 (జనంసాక్షి):** బలపాల గ్రామానికి చెందిన సైదమ్మ అనే వృద్ధ మహిళ తన భర్త మరణించి, సంతానం లేక ఒంటరిగా జీవిస్తూ, ఆహారం లేక అనారోగ్యంతో బలపాల బస్టాండ్ సమీపంలో నివశిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కి సమాచారం అందడంతో వారి ఆదేశాల మేరకు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ వెంటనే స్పందించి తన సిబ్బందితో కలిసి బలపాల గ్రామానికి వెళ్లి సైదమ్మను పలకరించి, ఆమెతో మాట్లాడారు. ఆపై మానవత్వాన్ని చాటుతూ ఆమెకు స్నానం చేయించి, కొత్త దుస్తులు వేయించి, అన్నం పెట్టించి, దుప్పట్లు, బట్టలు అందించారు. అనంతరం ఖమ్మంలో ఉన్న అన్నం ఫౌండేషన్ వారితో సంప్రదించి, ఆ సంస్థలో ఆమెను సురక్షితంగా చేర్పించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వీరాస్వామి, రమేష్, శివాని పాల్గొని సహకరించారు. ఈ సందర్భంగా ఎస్సై గండ్రాతి సతీష్ తన పోలీస్ సేవలో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అనాథలకు నిత్యం ఉచితంగా భోజనం అందించే అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలుపుతూ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మానవతా విలువలను ప్రతిబింబించే ఈ కార్యాచరణ పోలీసు శాఖ సేవాస్ఫూర్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట నవంబర్ 7 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని అన్ని గ్రా మాలకు శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ స్వర్ణలత తెలిపారు. 33/11kv కొండా పూర్ సబ్ స్టేషన్‌లో మరమ్మ త్తుల కారణంగా మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

## వరంగల్ జిల్లా డీఎఫ్ఓని మర్యాదపూర్వకంగా కలిసిన

### పర్వతగిరి మండల ముదిరాజ్ సంఘం మండల నాయకులు



**పర్వతగిరి నవంబర్ 07 (జనంసాక్షి):** (డిఎఫ్ఓ) పి శ్రీపతి ని కలిసి పర్వతగిరి మండల పరిధిలోని చెరువులలో కుంటలలో జరిగిన చేపల నష్టాన్ని వివరించడం జరిగింది. దానికి వారు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని సానుకూలంగా స్పందిం చడం జరిగింది ఈ సందర్భంగా వారి ని శాలువాతో పుష్పగుచ్ఛంతో సన్మానిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు. నిరటి వెంకన్న అల్లాడి ఎల్ల స్వామి. గుర్రం యాదగిరి. మండల యువత అధ్యక్షులు పిట్టల రాజు. చౌట పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోటరాజు ఏనుగల్లు ధోని దేవేందర్ కొంక పాక సంఘం అధ్యక్షులు బండారి దేవేందర్. కల్లెడ సంఘ అధ్యక్షులు తవిటి వెంక న్న. చింతనెక్కొండ అధ్యక్షులు ముద్రబోయిన యాకయ్య. అన్నారం సొసైటీ అధ్యక్షు డు కనుకుంట్ల అశోక్ మండలం ముదిరాజు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తాడిచర్ల ఓసీపీ గని తనిఖీ

### స్టార్ట్ రేటింగ్ అధికారులు




**మల్హార్, నవంబర్ 07 (జనంసాక్షి):** మండల కేంద్రమైన తాడిచర్ల ఏఎమ్మార్ కంపెనీ ఉపరితల బొగ్గు గనిలో స్టార్ రేటింగ్ 2024-25 కు గాను శుక్రవారం బొగ్గు నియంత్రణ అధికారులచే స్టార్ రేటింగ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రాజేంద్ర చోలే ఓఎస్డీ నాగపూర్, ఎస్ మధుసూదన్ జీఎం సేఫ్టీ సింగరేణి, పి. శ్రీధర్ ప్రొఫెసర్ నీట్ వరంగల్, ఎ. క్రిష్ణ మోహన్ ఓఎస్డీ సిసిఓ కొత్తగూడెం, పి. మోహన్ రావు జిఎం మైన్స్, టిజి జెన్కో పాల్గొన్నారు. స్టార్ రేటింగ్ కు సంబంధించిన అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే బొగ్గు గని పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారుల ను అభినందించడం జరిగింది. ఈకార్య క్రమంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్ -01 వైస్ ప్రెసిడెంట్ ఎ. ప్రభాకర్ రెడ్డి, కె ఎస్ ఎన్ మూర్తి , గని మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కె సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ సాధించిన రాజోలు విద్యార్థులు



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 07(జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా సారధ్యంలో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్ అనే అంశం మీద అక్టోబర్ 16 న వర్చువల్ గా నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొని, శుక్రవారం ప్రకటించిన ఫలితాలలో జెడ్ పి హెచ్ ఎస్ రాజోలు పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ వినయ్ కుమార్ మరియు సందీప్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడవ స్థానాన్ని సాధించి 27 వేల నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను మరియు గైడ్ టీచర్లైన కిషన్ , నరేష్ లను ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు దామోదర్ అభినందిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసి చైర్ పర్సన్ ఈశ్వరి మరియు ఉపాధ్యాయులు మోహన్, భీకు, సురేష్, రాజేశ్వరి, వసంత, కాశీనాథ్, సతీష్ కుమార్, కిరణ్ కుమార్ , ప్రభాకర్‌లు పాల్గొని అభినందించారు.

# హోరా హోరీగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

- గెలుపు కోసం పోటుపడుతున్న గురుకులాల జట్లు..
- మన గురుకులాల క్రీడాకారులు ముందంజలో ఉండాలి
- జోనల్ అధికారి దేవసేన



**ములుగు,నవంబర్ 07 (జనంసాక్షి):** మన టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్ గురుకు లాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ముందంజలో ఉండాలని కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన అన్నారు. జాకారంలో 11వ జోనల్ క్రీడలు రెండవ రోజు కొనసాగుతుండగా, ముఖ్య అతిథులుగా కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన ములుగు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రకళ, సీఐ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సం దర్భంగా క్రీడాకారులందరూ ఉపాధ్యాయ బృందం వందేమాతర గీతాన్ని దాదాపు 1100 మంది పాడి ఆకర్షన గా నిలిచారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటో మెడల్ అందజేశారు. జాకారం గురుకుల డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి క్రీడాకారు లకు మందులు పంపిణీ చేశారు. అండర్ 14 చెస్ విభాగంలో జైపూర్ ప్రథమ స్థానం కాసిపేట,రెండో స్థానం అండర్ 17 జైపూర్,ప్రథమ స్థానం కోటపల్లి రెండవ స్థానం అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్స్ సాయిచరణ్ బెల్లంపల్లి ప్రథమ స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం అండర్ 17 రంజిత్ ఏటూరు నాగారం మొదటి స్థానం సాయికుమార్ ఆసిఫాబాద్ రెండో స్థానం లక్ష్మణ్ కాసిపేట మూడవ స్థానం అండర్ 19 సాత్విక్ మంత నీ మొదటి స్థానం నటేష్ మంచిర్యాల్ రెండవ స్థానం గౌతం ఆసిఫాబాద్ మూడవ స్థానం గెలుచుకున్నారు 400 మీటర్స్ కార్తీక్ సిర్పూర్ మధు కాస్పేట్ రాజు జాకారం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుపొందారు . లాంగ్ జంపులో అండర్ 14 మధు కాసిపేట మొదటి స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం రాజు తృతీయ స్థానం చరణ్ కాసిపేట రామ్ చరణ్ పెద్దపెల్లి తృతీయ స్థానం అండర్ 19 మొదటి స్థానం సాత్విక్ జైపూర్ ద్వితీయ స్థానం సాయికిరణ్ ఆసిఫాబాద్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పిడి వెంకట్ రెడ్డి, డిసివో లు బిక్షపతి ,జె. యాదగిరి, స్టాప్ సెక్రెటరీ యాదగిరి,వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి, ప్రభాకర్, సురేష్ బాబు , శ్రీను, సుధాకర్ పిడి వెంకటరెడ్డి పిఈటి చంద్రమౌళి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్,యాదగిరి,రామచంద్రం, రజిని, బ్రహ్మచారి, సంపత్,ఆనంద్,మమత, పుల్లయ్య, దయానంద్, ముఖేష్, శ్రీనివాస్, డాక్టర్ రాములు,సదయ్య,పిడి లు, పీఈటి లు, పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల పేర్లతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- వర్గ పోరుకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీ
- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్



**శాయంపేట, నవంబర్ 7 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చారని, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న పథకాల అమలు చేయడం లేదని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గుర్రం రవీందర్ అన్నారు. మొంథా తుఫాను వల్ల వేలాది ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంట నష్టం కలుగుతే పరామర్శించడానికి వచ్చిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారిని నిత్యం పార్టీలు మార్చేవారు విమర్శించడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఏ నాయకుడు, అధికారి నష్టపోయిన రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించిన దాఖలాలు లేవు, అందువల్ల ఎమ్మెల్సీ మధుసూదన చారి అధికారులు స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 చొప్పున ఇవ్వాలని చెప్పడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం వల్లనే రైతు ఆత్మహత్యలు, ఆటో కార్మికుల ఆత్మహత్యలు, గురుకుల విద్యార్థుల మరణాల కారణమని అన్నారు. గ్రామ పంచాయతీ గా ఉన్న భూపాలపల్లి ని జిల్లా స్థాయికి తీసుకవచ్చి 3000 ల కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత మధుసూ ధనచారిది అన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే చిల్లర మల్లర మా టలు మానుకొని ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధాపడాలి అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలో గతంలో పోటిచేసిన నాయకులు డిపాజిట్ రాని వారు కుడా ఉన్నారు, అది మరిచి స్థానాల గురించి మాట్లడా టం వారి విజ్ఞతకే వదిలేస్తున్నం అన్నారు. వర్గ పోరు గురించి మాట్లాడు తున్న కాంగ్రెస్ నాయకులు వర్గ పోరు ఎక్కడుందో ఇటీవల మంత్రి బిడ్డ చేసిన వ్యాక్యలే నిదర్శనం అది ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. వర్గ పోరు అంటనే కాంగ్రెస్ కు పుట్టినీళ్ళు గల్లీ నాయకులు వర్గపోరు గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుంది అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరిచి నోరు అదుపులో పెట్టుకోని స్థాయిని మించిన మాటలు మాట్లడటం మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పల్లేబోయిన సారయ్య, మార్క సుదర్శన్, శంకర్, కొత్తగట్టు సాయిక్రిష్ణ ,అరికిళ్ల విజయ్ ,బూర విజయ్ తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ప్రజాపాలనలో గ్రామాలకు మహర్దశ

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నవంబర్ 7 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం గీసుగోండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనా థపురం గ్రామాలలో సి ఆర్ ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి, మహర్దశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభి వృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటా యించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ను అందిస్తు న్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతు న్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నా 0మనితెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# షీ టీం పై మహిళా ఉద్యోగులకు అవగాహన సదస్సు

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న సింగరేణి మహిళా ఉద్యోగులకు షీ టీం పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అందరూ వారు పని చేస్తున్న పని స్థలాలలో ఎటువంటి ఇబ్బంది ఉన్నా నిర్భయంగా సింగరేణి సంస్థలో ఉన్న ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ వారికి తెలియజేయవచ్చని,ఇబ్బంది కలిగించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సంస్థ ఎల్లవేళలా ముందు ఉంటుందని తెలియజేశారు. మంచిర్యాల జోన్ షి టీమ్ ఎస్.ఐ.హైమ,శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్ మాట్లాడుతూ మహిళల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. మహిళలను బయట కానీ,ఎక్కడైనా ఆకతాయిలు భయాందోళనలకు గురిచేసిన,వేధించి ఇబ్బంది కలిగించిన,ఇబ్బందికరంగా మాట్లాడిన,తమకు ఫిర్యాదు చేయాలని,మహిళలపై కానీ,విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే డయల్ 100 లేదా షీ టీం నెంబర్ 6303923700 కు సమాచారం అందించాలని తెలిపారు.మహిళలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, మహిళలు తప్పనిసరిగా ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని,పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు. సమాజంలో మహిళలు,బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరి



స్తామని,ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరములు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని,మొబైల్ యాప్‌లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు.సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 కు ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,అధికారుల సంఘం ట్రెజరర్ పద్మ, డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి,లా అధికారులు మల్లేష్,ప్రబంధిత ,ఐఇడి అధికారి సంగీత,పిఒ కాంతారావు,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్,షి టీమ్ సిబ్బంది ,సింగరేణి మహిళా ఉద్యోగులు, సింగరేణి ఉన్నత పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల ద్వారా విజ్ఞానం



**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 7 (జనంసాక్షి):** విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని వరంగల్ నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే ఉదయ్ కుమార్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో, ట్రై సిటి విద్యార్థులకు క్విస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, మానవమేధస్సు ఎంతో గొప్పదని సూపర్ కంప్యూటర్లను సైతం నడిపించేది మనిషి మీదసే అని ఆయన అన్నారు. బివిపి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బివిపి సౌత్ రీజినల్ సంస్కార్ కన్వీనర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కెరీర్ను మెరుగుపరచుకోవటానికి భారద్వికాస్ పరిషత్ క్విజ్ పోటీలు దోహత పడుతున్నాయి అన్నారు. ఈ పోటీలలో ఒక్కో పాఠశాల నుండి నలుగురు విద్యార్థుల చొప్పున 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు కార్యదర్శి కే సత్యనారాయణ అన్నారు. ఈ క్విజ్ పోటీలకు క్విజ్ మాస్టర్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రజ్ఞ వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్వీనర్ వివేకానంద ప్రసాద్, బి వెంకట్ రెడ్డి, బిసి రామారావు, పాఠశాల డైరెక్టర్ పి వెంకటరమణ పాల్గొన్నారు.విజేతల వివరాలు సీనియర్స్ విభాగంలో శారదా హైస్కూల్ ప్రథమ, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ ద్వితీయ, డిఫాడిల్ హై స్కూల్ తృతీయ బహుమతులు సాధించారు. జూనియర్స్ విభాగంలో శారదా హైస్కూల్ ప్రథమ, స్టాండర్డ్ హైస్కూల్ ద్వితీయ,రిషి హై స్కూల్ తృతీయ బహుమతులు సాధించారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం




**నూగూర్ వెంకటాపురం నవంబర్ 7(జనంసాక్షి):-** వెంకటాపురం మండలం బర్లగూడెం పంచాయతీ పరిధిలో గల రామవరం,పర్శగూడెం గ్రామలలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జ్యోతి హాజరై మాట్లాడుతూ మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలనిఅన్నారు.ఇంటి చుట్టు పక్కల ఏమైనా నీరు నిల్వ ఉంటే శుభ్రంగా చేసుకోవాలని చూచనలు చేశారు. ప్రస్తుతం విష జ్వరాలు వస్తున్నాయని,కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలనిఅన్నారు. ఇంటి చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన తెలిసి ఉండాలి మంచి ఆహారం తీసుకోవాలి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు, వెద్య సూపర్వైజర్ కోటిరెడ్డి, వెంకటాపురం,వాజేడు మండలాల కోఆర్డినేటర్స్ జి హనుమంత్, కామేష్, యానిమేటర్స్ ప్రశాంత్,నరేష్,పద్మ, ఉషా, రమాదేవి, స్వరూప, భాస్కర్ ఇందిరా,సుజల,ఆశా వర్కర్, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## హనుమకొండ కలెక్టరేట్‌లో వందేమాతరం గీతాలాపన

- వందేమాతరం గీతాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 7 (జనంసాక్షి) :** బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నిం పిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా వందేమాతరం వార్షికోత్సవ వేడుకలు

**కాసిపేట నవంబర్ 7(జనంసాక్షి):** స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 సంవత్సరాల వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో, ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతం ఆలపించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, ఎంపీ ఓ షేక్ సర్దార్ అలీ, పర్యవేక్షకులు లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, తిరుపతి, పి ఆర్ ఏ ఈ జగన్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జస్టిస్ గావాయ్ పై దాడి అప్రజాస్వామీకం



**పరకాల, నవంబర్ 7 (జనంసాక్షి):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై మను వాదుల దాడి అప్రజాస్వామికమని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ అన్నారు. శుక్రవారం రోజున పరకాల పట్టణం లోని అమర దామం లో టీఎంజేఫ్ మండల అధ్యక్షుడు మడికొండ పవన్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెండ్యాల సుమన్ మాట్లాడు తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పైన న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన దాడి ప్రయత్నాన్ని ఖండిస్తున్నాం అన్నారు. భారత ప్రజాస్వామ్య, న్యాయవ్యవస్థ పైన జరిగిన కుట్రపూరిత దాడిగానే భావిస్తున్నాం అన్నారు. దాడి చేసిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేసారు. గవాయి పై దాడి యావత్ దళిత జాతి పై జరిగిన దాడిగా చూడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికి దోషులను అరెస్ట్ చేయడం సిగ్గు చేటనీ, వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఇందులో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని, 17న ఢిల్లీలో జరిగే ర్యాలీ నీ విజయవంతం చేయా లనీ టీఎంజేఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం టీఎంజేఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, జిల్లా నాయకులు కామ్రేడ్ టీవీ సీఈఓ ఒంటెరు రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వందేమాతరం గీతాలాపన



**చెన్నారావుపేట, నవంబర్ 7 (జనంసాక్షి):** వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. శుక్రవారం ఎంపీడీవో వెంకట శివానంద్ ఆధ్వర్యంలో కస్తూర్బా విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతానికి సంబంధించిన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాదాబ్, కస్తూర్బా ఉపాధ్యాయులు తేజస్విని, కమల, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూటయాభై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా వందేమాతరం దేశభక్తి గీతం



**మహదేవపూర్ నవంబర్ 7 (జనంసాక్షి):** 150 సంవత్సరాలు పూర్తి అయిన సం దర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయము ఆవరణలో మండల పరిషత్ అధికారులు. రెవిన్యూ అధికారులు ఐసిడియస్ అధికారిని రాధిక. అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తో కలిసి సామూహిక వందేమాతర పూర్తి గేయా న్ని ఆలపించడం జరిగిందన్నారు. ఈ సందర్భము అధికారులు మాట్లాడుతూ . ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి భారత చరిత్రలో వందేమాతర గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అయిత రాధిక. ఎంపీడీవో రవీంద్రనాథ్. తాసిల్దార్ రామారావు. నాయబ్ తహసిల్దార్ కృష్ణ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఐసిడిఎస్ కార్యాలయం సూపర్వైజర్లు. అన్ని శాఖల సంబంధించిన సిబ్బంది. పాల్గొన్నారు.

## వందేమాతర గీతం ఆలపించిన పోలీసులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఎస్పీ ఆఫీసు ముందు పోలీసులు శుక్రవారం వందేమాతర గీతం ఆలపించారు. జాతీయ గేయం రచించి 150 సం.రాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ దేశభక్తిలో భాగంగా సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించినట్లు తెలిపారు. ఈ గేయం దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబించిందని, ప్రతి భారతీయుడువందేమాతరం గేయాన్ని గర్వంగా ఆలపించాలి అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) రత్నం, ఆర్ఐ పూర్ణచందర్, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాలి: సీఐ మల్లేష్

**చిట్యాల, నవంబర్ 07( జనం సాక్షి ):**దేశభక్తిని పెంపొందించేందుకు వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాలని సిఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో కాకతీయ హై స్కూల్ విద్యార్థులతో కలిసి జాతీయ గేయం వందేమాతరాన్ని రచించి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా విద్యార్థులు , పోలీస్ సిబ్బందితో సామూహిక వందేమాతర గీతాన్ని అలపించారు. విద్యార్థులకు జాతీయ భావం ఐక్యత సామూహిక భావం గురించి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వందేమాతర గీతం భారత స్వాతంత్ర పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించే గీతమని తెలిపారు. వందేమాతరం గీతాన్ని 1875 నవంబర్ 7న రచయిత బంకించంద్ర చటర్జీ రాశారు. ఇది ఆయన ప్రసిద్ధ నవల ఆనంద మట్ లో 1882 ప్రచురితమైంది. సంస్కృతీకరించిన బెంగాలీలో రాసిన ఈ పాట, భారత మాత భూమిని దేవతల స్తుతించి దేశభక్తిని రేకేత్తించే స్వరాలు కలిగి ఉంది. 1896లో కలకత్తాలోని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో గురుదేవ్



రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారిగా అలపించారు. ఈ గొప్పతనాన్ని గుర్తించి 1937లో భారత రాజ్యాంగ సభ దీనిని జాతీయగీతం గా ఆమోదించింది. జనగణమన గేయంతో కలిసి ఈ గీతం జాతీయ స్వరంగా మారి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన జాతీయగీతం గా ప్రసిద్ధి చెందినదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ యాకయ్య, గిరి, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, సందీప్, మమత,శ్రావణి ,మమత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కు ముగ్గురు కొత్త ఎంపిఓ లు కేటాయింపు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి,నవంబర్ 07(జనం సాక్షి).**శుక్రవారం గ్రూపు 2 ద్వారా నియమితులై ములుగు జిల్లా కు కేటాయించ బడిన ముగ్గురు ఎంపిఓ లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌కు కలెక్టర్ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలను అందిం చారు. విధుల్లో చేరిన ముగ్గురు ఎంపిఓ లకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 ద్వారా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచిం చారు. ఈ సందర్భంగా ఈ క్రింద పేర్కొ న్న మండలాలకు ఏటూరునాగారం పి వినయ్, ఎస్ఎస్ తాడ్వాయి జి మహేందర్, వెంకటాపురం లను కొత్త ఎంపీఓ లుగా కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు పట్టించుకోని విద్యుత్ అధికారులు



**ఆత్మకూర్, నవంబర్ 7 (జనం సాక్షి):**ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఆరేపల్లి వాడలో పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు ప్రజలు నడిచే దారిలో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటువైపు నుంచి వెళ్లాలంటే విద్యుత్ ప్రమాద బారిన పడవలసిందే వర్షం వచ్చినప్పుడు ఈదురు గాలులు రావడంతో విద్యుత్ వైర్లు చాలా క్రిందికి వేలాడుతున్నాయి , అటువైపు మనుషులు వెళ్లాలంటే ఆ విద్యుత్ వైర్లు తాకే ప్రమాదం ఉందని అంటున్నారు. ప్రమాదాలు జరిగితే గాని అధికారులు పట్టించుకోరా పట్టించుకునే పరిస్థితి లేదా అని విద్యుత్ అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. ఎంతో కాలం నుంచి ఈ విద్యుత్ వైర్లు చాలా క్రిందికి వేలాడుతూనే ఉన్నాయి. అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా గానీ వారు పట్టించుకోవడంలేదని ప్రజలు విద్యుత్ అధికారులపై కాలనీవాసులు మండిపడుతున్నారు. ఈ విద్యుత్ వైర్లను సరిచేసి మాకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

## మరిపెడ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సామూహిక వందేమాతరం గీతాలాపన



**మరిపెడ నవంబర్ 7 (జనంసాక్షి)** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గుగు లోతు రవి ఆధ్వర్యంలో శుక్రవారం వందే మాతరం 150 సంవత్సరాలు సందర్భంగా సామూహిక గీతాలాపన చేశారు. అదేవిదంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై సమీక్షా తీసుకోవడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యో విదంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని, ప్రతి బుధవారం మరియు శనివారం ల లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రిమిక వ్యాధులైన బిపి, షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదేవిదంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలనితెలి యజేసారు. ఈ కార్యక్రమం లో పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ కిరణ్,సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, సౌజన్య,అఖిల, సరిత, పి హెచ్ ఎన్ ఓ మంగ మ్మ,సూపెర్వైసోర్ ,ఆచార్యులు,సుదర్శన్, లషి కుమారి, హెల్త్ అసిస్టెంట్, వీరయ్య, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు..

## డిగ్రీ కళాశాలలో వందేమాతర గేయం సామూహిక ఆలాపన

**ఏటూరునాగారం,నవంబర్ 07(జనంసాక్షి).**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉదయం 10గంటలకు సామూహికంగా అధ్యాపకులు మరియు విద్యార్థులు గేయాన్ని ఆలపించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మాట్లాడుతూ, బంకించందర్ చటర్జీ ఆనంద్ మట్ అనే నవలలో ఈ గేయాన్ని రాశారని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఒకటి చేసినది ఈ గేయం అని వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ పి జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, భాస్కర్, భారతి,విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పాఠశాలకు స్మార్ట్ టీవీని బహూకరించిన హెచ్ఎం అన్నం సంధ్యారాణి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 07 ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎం అన్నం సంధ్యారాణి పాఠశాలకు ఒక 32 ఇంచుల స్మార్ట్ టీవీని శుక్రవారం బహుకరించడం జరిగింది. స్టేషన్ ఘనపూర్ ఎంఈఓ జి కొమురయ్య పాఠశాల లో టీవీ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లా డుతూ తమ మనుమడు పి జయాన్ మొదటి పుట్టిన రోజు ను పురస్కరించుకొని ఈ టీవీ బహుకరించినట్లు తెలిపారు. టీవీ బహుకరించిన పాఠశాల హెచ్ఎం అన్నం సంధ్యారాణిని అభినందించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కాత్యాయని, సంధ్యారాణి, చంద్ర మౌళి, సునీల్,విజేందర్, ఎపిఎస్ చైర్మన్ ఎ వసంత, సీఆర్పిలు శ్రీలత,లవన్, రమేష్ తదితరులు పాల్గొన్నా రు.

## వందేమాతర గీతాన్ని ఆలపించిన అధికారులు



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 07 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతో పాటు అన్ని గ్రామా ల్లో దేశ స్వతంత్ర ఉద్యమాన్ని తారస్థాయి కి చేర్చిన వందేమాతర గీతనికి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహించిన సామూహిక వందేమాతర గేయలాపన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డిఓ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిటి సంధ్యారాణి, ఎంపీడీవో విజయశ్రీ, సీఐ వేణు,ఎస్సైలు వినయ్ కుమార్, రమేష్, రాజేష్, మనీషా, ఎంఈఓ కొమురయ్య, కమిషనర్ రాధాకృష్ణ, ఆర్ ఐ శ్రీకాంత్, ఉపేందర్, హెచ్ఎం సంపత్, గిరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ డివిజన్ ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం వందేమాతర గీతనికి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా సామూహిక వందేవ ాతర గేయలాపన చేశారు.ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ జి ఎస్ఐ కేనరేష్,ఎస్ఐ కే సుధా మాధురి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరుకల కులస్తుల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి

**ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేమసారం తిరుపతి**



**నస్పూర్ (జనంసాక్షి):** ప్రభుత్వాలు మారుతున్న తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఎరుకల కులస్తులు సమాజంలో ఎన్నో రకాలుగా వివక్షతకు గురవుతున్నారని,వారి జీవన ప్రమాణాలు మాత్రం మారడం లేదని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం నస్పూర్ లోని కలెక్టరేట్ ముందు జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఒక రోజు దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లడుతు ఎరుకల,పందుల పెంపకం దారుల హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. సమాజంలో ఎన్నో రకాలుగా వివక్షతకు గురవుతున్న ఎరుకల కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎరుకల కులస్తుల సంక్షేమం కోసం పందుల పెంపకందారులకు ప్రతి కుంటుంబానికి 5ఎకరాల భూమి కేటాయించాలన్నారు. శాస్త్రీయ పద్ధతిలో వందుల పెంపకం కోసం ప్రభుత్వమే శిక్షణ ఇప్పించి 100% సబ్సిడీతో పందుల ఫామ్స్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఎరుకల మహిళకు రూ.2500 ఇవ్వాలన్నారు.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో నిర్మించనున్న షట్టర్లలో పంది మాంసం దుకాణం కోసం 10 షటర్లు కేటాయిస్తూ,ఇండ్లు లేని ప్రతి ఎరుకల కుటుంబానికి 100 గజాల స్థలం కేటాయించి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకలవ్య కమ్యూనిటీ హాల్ కు 10 గుంటల స్థలం కేటాయించాలని,జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలన్నారు.ప్రతి ఎరుకల మహిళా గ్రూపు సంఘానికి 10లక్షల రూ.లు వడ్డీ లేకుండా ఇవ్వాలని పేర్కొన్నారు.ప్రత్యేక ఎస్.టి. కమీషన్ ను ఏర్పాటు చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి ఎరుకల నిరుద్యోగికి 100% సబ్సిడీతో ఆటోలు ఇప్పించాలని అన్నారు.వివిధ శాఖలో వున్న ఎస్.టి. బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రెవెల్లి ఓదెలు,జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉండ్రాల రవి,జిల్లా ఉపాధ్యాక్షులు ఉండ్రాల అశోక్,జిల్లా కోశాధికారి దుగ్యాల సంతోష్,జిల్లా సహాయ కార్యదర్శ దుగ్యాల సుభాష్,జిల్లా ప్రచార కార్యదర్శి జగన్నాథుల సంతోష్,చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు దుగ్యాల రవి కుమార్,చెన్నూర్ మండలాధ్యక్షులు జగన్నాథుల బాపు,కోటపల్లి మండలాధ్యక్షులు ఉండ్రాల సంతోష్,వేములపల్లి మండలాధ్యక్షులు జగన్నాథుల సంతోష్ పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు బ్యూరో,నవంబర్05(జనంసాక్షి):** బాగా చదువుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ విద్యార్థినిలకు సూచించారు.శుక్రవారం ములుగు మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలో బిఈఎల్ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి) క్రింద జిల్లాలోని 9 ఆశ్రమ పాఠశాలలు చిన్న బోయినపల్లి, కర్లపల్లి,లక్ష్మీ నగరం,ఎకె ఘనపూర్, జగ్గన్నపేట, మేడారం,తాడ్వాయి చిరుతపల్లి-1, ఊరటం, కేజీవీ కన్నాయి గూడెం పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాలను సంస్థ తరపున జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమక్షంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం ములుగు జిల్లాలో చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఇంత మారుమూల ప్రాంతాలను ఎంచుకుని మా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పరికరాలను అందించడం ద్వారా విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు ఎంచుకున్న భాషపై డిజిటల్ విషయ పరిజ్ఞానం తెలుసుకోనుటకు, నేర్చుకొనుటకు ఎంతగానో ఉపయోగ ̐పడతాయని అన్నారు.ఈ సందర్భంగా బిఈఎల్ భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ జనరల్ మేనేజర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ తరపున అందించే డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల వల్ల విద్యార్థులకు భాష నైపుణ్యాల అవగాహన ఎంతగానో తోడ్పడుతుందని మరియు భవిష్యత్తులో ఈ యొక్క పరికరాల ఉపయోగము వల్ల విద్యార్థులు ఎంచుకొనున్న సబ్జెక్టులో విషయ అవగాహన తోడ్పడుతుందని అన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో స్కూల్ నెట్ ఇండియా లిమిటెడ్ సంస్థ అకాడమిక్ మేనేజర్ నర్సింగ్ దాస్ తొమ్మిది ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లకు , కంప్యూటర్ ఆపరేటర్లకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల ఉపయోగం పై ప్రదర్శించి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటూరునాగారం డిడి జనార్ధన్,ఎటిడిఓ అజయ్ కుమార్ ,ఎసిఎంఓ కోడి రవీందర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్ .రమాదేవి, మహిళా జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు,బిఈఎల్ సంస్థ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తి మంత్రం



**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 7(జనంసాక్షి):** వందేమాతర గీతం ఆవిష్కరి ంచి 150 సంవత్సరాల సందర్భంగా ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామూహిక వందే మాతర గీతాలపన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమ కాలంలో వందేమాతర గీతం స్ఫూర్తి మంత్రంగా పని చేసిందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న నవంబర్ 7 వ తేదీన పూర్తి గీతాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా ఏవీవీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వందేమాతర గీతం పూర్తి గీతం యొక్క భావాన్ని తెలియజేసారు. భారతీయుల్లో దేశభక్తిని, స్ఫూర్తి ప్రదాయకమైన భావాలతో కూడిన వందేమాతర గీతం ప్రజలందరిలో ఐకమత్యానికి దోహద పడిందని అన్నారు. గీతాలాపన అనంతరం వందేమా తరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వందేమాతర గీత విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ కళాశాలల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఇన్చార్జి వాసుదేవులు అధ్యాపకులు వీరేశలింగం, చండీశ్వర్ ,రాజశేఖర్, భాస్కర్, డాక్టర్ విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి అధ్యాపకులు ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, అర్చన, సరోజ, పీడీ గోపి నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు త్వరగ పూర్తి చేయాలి: ఎంపిడిఓ



**సారంగాపూర్, నవంబర్7 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు కౌట్ల బి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని . అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .మిగతా పనులు కూడా పూర్తి చేసుకొని త్వరగా గృహప్రవేశం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లోపంచాయతీ కార్యదర్శి సుధాకర్, గృహ నిర్మాణాధికారి ఏఈ నాగార్జున లబ్ధిదారులు ఉన్నారు.

## జిల్లా జడ్జిగా బొచ్చు సుజై కి పదోన్నతి



**పరకాల, నవంబర్ 7 (జనంసాక్షి):** పరకాల పట్టణానికి చెందిన మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య కుమారుడు బొచ్చు సుజై హైదరాబాద్ డిస్ట్రిక్ట్ జడ్జిగా ఏడవ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందారు. సుజయ్ ప్రస్తుతం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సీనియర్ సివిల్ జడ్జ్, అసిస్టెంట్ సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సుజయ్ మాట్లాడుతూ తన తండ్రి బొచ్చు సమ్మయ్య ఆశీర్వాదంతో పదోన్నతి పొందినట్లు తెలిపారు. సుజై కి పదోన్నతి పట్ల పరకాల పట్టణంలో మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత



**ఏటూరునాగారం, నవంబర్ 07(జనంసాక్షి):** మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన దొంగిరి రాజశేఖర్ అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, కానిస్టేబుల్ హరీష్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయం ఆలపన

**నెక్కొండ, అక్టోబర్ 07 (జనంసాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ అధికారుల ఆదేశాల తో శుక్రవారం ఉదయం నెక్కొండ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ సెంటర్లో, వందేమాతరం పాట రచించి 150 సంవత్సరంలు పూర్తయిన సందర్భంగా, నెక్కొండ సిఐ ఎస్.శ్రీనివాస్, ఆధ్వర్యంలో, సామూహికంగా కూడుకొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# జీపీ కార్యదర్శులను నియమించరూ!

బాధ్యతలు అప్పగించారు. మేజర్ గ్రామపంచాయతీలు అయిన జల్లి, అమీనాబాద్, చెన్నారావుపేట, కోనాపురం నాలుగు గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులే లేకపోవడం గమనార్హం.

**ఇన్చార్జిల పాలనలో అనేక ఇక్కట్లు...**

గ్రామాలకు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులను నియమించడంతో గ్రామాలలోని ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శులు వారి సొంత గ్రామాలలోని పనులను చూసుకొని ఇన్చార్జి గ్రామాలకు వచ్చేసరికి గ్రామాలలోని ప్రజలు తమ పనులు సమయానికి కాక విసిగి వేసారి పోతున్నారు. ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శికి రెండు గ్రామాలను అప్పగించడంతో రెండు గ్రామాల పరిపాలన, అభివృద్ధి పనులు చూసుకోవాలంటే నానా తంటాలు పడుతున్నారు. అంతేకాక రెండు గ్రామాల ప్రజలకు సత్వర న్యాయం చేయలేకపోతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రెండు నెలలుగా ఇన్చార్జి మండల పంచాయతీ అధికారే దిక్కు..**

చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న శ్రీధర్ రాజు గత మూడు నెలల క్రితం దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్లారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ పోస్టు ఖాళీగానే ఉంది. కానీ గత రెండు నెలల క్రితం నర్సంపేట మండల పంచాయతీ అధికారి రామ్మోహన్ కు చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారి బాధ్యతలు అప్పగించారు. ఆయన నర్సంపేట మండలం చూసుకొని చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాలను పర్యవేక్షించాలంటే పర్యవేక్షించలేకపోతున్నారు. అసలు మండలానికి ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు పోతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు వస్తున్నారా.. లేదా... ఏ పనులు చేపడుతున్నారు... ఏం అభివృద్ధి జరుగుతోంది... అనే విషయాలను పరిశీలించి పర్యవేక్షించే వారే కరువయ్యారు. దీంతో గ్రామాలలో అటు మండల పంచాయతీ అధికారి, ఇటు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది.

**మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులను నియమించాలి....**

చెన్నారావుపేట మండలానికి మండల పంచాయతీ అధికారిని, గ్రామాలలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల స్థానాల్లో నూతన పంచాయతీ కార్యదర్శులను నియమించాలని మండల ప్రజలు, గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి చెన్నారావుపేట మండలం పై ప్రత్యేక దృష్టి సారించి మండల పంచాయతీ అధికారి, గ్రామాల్లో నూతన పంచాయతీ కార్యదర్శులను నియమించి గ్రామాల అభివృద్ధి జరిగే విధంగా చూడాలని కోరుతున్నారు.

## ఎస్జీఎఫ్ ఫుట్బాల్ రాష్ట్ర స్థాయి ఎంపికలు



**ఖానాపూర్ టౌన్ నవంబర్ 7 (జనం సాక్షి)** : హెవెన్ ఆఫ్ హోప్ హై స్కూల్లో జరిగిన ఎస్జీఎఫ్ ఫుట్బాల్ రాష్ట్ర స్థాయి ఎంపికల్లో జడ్పిఎస్ఎస్ గర్ల్స్ హై స్కూల్, ఖానాపూర్కు చెందిన విద్యార్థినులు ఓ.ఇంధు (9వ తరగతి), డి.దివ్య (9వ తరగతి) రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సంధ్యారాణి గారు, శారీరక విద్యా ఉపాధ్యాయురాలు సుజాత గారు మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

## ఆత్మకూరులో వందేమాతరం సామూహిక గీతాలాపన



**ఆత్మకూరు, నవంబర్ 7 (జనం సాక్షి):** మండల కేంద్రం లోని టీఎస్ ఆర్టీసీ కంట్రోలర్ పసునూరి రవీందర్ సామాజిక ఉద్యమ కెరటం జన్ను కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి మహేందర్ ,పెరుమాండ్ల ప్రభాకర్, సముద్రాల సాంబయ్య, భయ్యా రాంబాబు, విద్యార్థినీ ,విద్యార్థులు మహిళలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ నవంబర్ 07 (జనంసాక్షి) :** అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడి సెంటర్ మరిపెడలో ఆషిక్, అస్మ దంపతుల కుమార్తె అనయ అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ముఖ్యమన్నారు.

## క్యాన్సర్పై విజయం స్క్రీనింగ్తోనే సాధ్యం

**జిల్లా వైద్య ఆరోగ్యశాకాధికారి డాక్టర్ రవి రాథోడ్**



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 07(జనం సాక్షి):** జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని సమాజం లో జీవన ప్రమాణాలు పెరగడం జీవన శైలి లో మార్పులు రావడం తో అసంక్రమిత వ్యాధులు ( దీర్ఘ కాలిక వ్యాధులు) పెరుగుతున్నాయని, బి. పి., షుగర్ లతో పాటు ఈ రోజుల్లో క్యాన్సర్ కేసులు కూడా గణనీయం గా నమోదు అవుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాకాధికారి డాక్టర్ రవి రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మత్తు పదార్థాల వినియోగం, వంశపారంపర్య కారణాలవల్ల ప్రతి సంవత్సరం చాలా ఎక్కువ సంఖ్యలో కొత్త క్యాన్సర్ కేసులు గుర్తింప బడుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేస్తూ వీటిలో చాలా కేసులు ఆలస్యం గా గుర్తించబడటం తో రేడియో , కీమో చికిత్సలు తీసుకోవలసిన అవసరం రావడం, తిరిగి నయం చేయలేని స్థితి లో వుండటంతో అధిక మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. కుటుంబాలు ఆర్థిక భారం, మానసిక ఒత్తిడి ని ఎదుర్కొంటున్నాయని, బి. పి., షుగర్ పరీక్షలు ఎంత ముఖ్యమనే భావనలో వున్నారో, అదే విధంగా క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవడంలో వుండాలన్నారు. ప్రభుత్వం 18 సంవత్సరాల పైబడిన వారందరికి ఉచితం గా నోటి, రొమ్ము మరియు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తోందని మీ ఇంటి వద్దకు వస్తున్న ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని, మీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ పరీక్ష లు ఉచితం గా చేయబడునన్నారు. మీ వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఏమైనా అనుమానాస్పద లక్షణాలు వుంటే వాటిని వెంటనే మెడికల్ కాలేజీ ఆసుపత్రులలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్స్కి రిఫర్ చేసి తక్షణమే ప్రత్యేక ఉచిత వైద్య సదుపాయం, అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

## మొక్క జొన్న సాగు రైతులు ఆర్గనైజర్, కంపెనీ నుండి అగ్రిమెంట్ చేసుకొని మక్క సాగు చేయాలి..

**మండల వ్యవసాయ అధికారి నవీన్**



**నూగూర్ వెంకటాపురం 7(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్,కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలని వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు తెలియజేశారు... గత సంవత్సరం మొక్కజొన్న విత్తనోత్పత్తి లో తలెత్తిన సమస్యలు అనుభవాల దృష్ట్యా రైతులు మోసపోకుండా ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించారు. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి అగ్రిమెంట్ తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి విత్తనాలు ఎరువులు పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలనిఅన్నారు. అగ్రిమెంట్, బిల్లులు పంట కాలం పూర్తయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. పంట పెట్టుబడి కింద కంపెనీ లేదా ఆర్గనైజర్ ఇచ్చే డబ్బులు కేవలం బ్యాంక్ అకౌంట్ ద్వారానే జమ చేసుకోవాలని, నగదు రూపంలో తీసుకోవద్దని రైతులకి తెలిపారు... పంట వేసుకున్న తర్వాత కంపెనీ తరఫున ఫీల్డ్ ఏజెంట్లు తప్పనిసరిగా పంటని తరచుగా పర్యవేక్షిస్తూ వ్యవసాయ పంటలో వచ్చే ఇబ్బందులని వ్యవసాయ శాఖ ద్వారా నివృత్తి చేసుకొని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. రైతులు అధిక దిగుబడులు పొందేలా చూడాలి అని అన్నారు. ఆర్గనైజర్లు సైతం రైతులకు అందించే ఎరువులు పురుగుమందులు అన్ని లైసెన్సుడు ఎరువులు పురుగు మందుల దుకాణం నుంచి అందజేయాలని ఆర్గనైజర్లకి వ్యవసాయ అధికారి తెలిపారు. కంపెనీ గాని ఆర్గనైజర్లు గాని రైతులకి అగ్రిమెంట్ ఇవ్వకుండా మొక్కజొన్న సాగు చేయించి రైతులకి నష్టం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ నుండి వచ్చే సలహాలు సూచనలని రైతులు ఎప్పటికప్పుడు తప్పక పాటించాలని కోరారు.

## వివాహ వేడుకల్లో వందేమాతర గీతాలపన



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 07 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని రంగ సాయి పేటకు చెందిన కానిస్టేబుల్ గోగికార్ శ్రీకాంత్ లక్ష్మిసాయి ల వివాహం శుక్రవారం మామూనూరు వద్ద గల హెచ్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగాయి.. బంకింగ్ చంద్ చటర్జీ వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్ళు అయినందున కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు వివాహ వేడుకల్లో సామూహిక వందేమాతర గీతాలాపన చేసి దేశభక్తిని చాటారు.. ప్రతీ ఒక్కరు హక్కులను పొందినట్లే ప్రాథమిక విధులను అదేశిక సూత్రాలను పాటించాలనే ఉద్దేశ్యంతోనే వివాహ వేడుకల్లో వందేమాతరం పాడించామని పెళ్ళిపెద్దలు తెలిపారు.. వివాహ వేడుకల్లో దేశభక్తితో చేపట్టిన కార్యక్రమం పట్ల పలువురు అధికారులు, ప్రముఖులు అభినందలు తెలిపారు..

## మొంథా తుఫాన్ బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలి : టీడీపీ

**ఆత్మకూర్, నవంబర్ 7 (జనం సాక్షి):** అత్మకూరు మండల పరిధిలో మొంథా తుఫాన్ కారణంగా పలు గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలివానలు, భారీ వర్షాలతో పంటలు నాశనం కావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ పరిస్థితిని పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షుడు మరిగిద్దె రాజేశ్వర్ రావు బాధితులను పరామర్శించారు. మౌలిక సదుపాయాలు అందించాలంటూ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో స్థానిక తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించి ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని, రాజేశ్వర రావు తెలిపారు.

## ఎల్లారెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ములుగు/వెంకటాపూర్, నవంబర్05(జనం సాక్షి):** వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తుల,రైతుల సౌకర్యం గ్రామంలోని భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ,సెంటర్ ఇంచార్జ్ గంద్రకోట సుమలత ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ, సీసీ బీమా నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యారాణి, ఎర్ర వేణి స్వరూప,గ్రామస్తులు హమాలీలు,రైతులు, గ్రామస్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ గీతం గౌరవం పెంచాలి

**పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్...**



**భీమదేవరపల్లి నవంబర్ 07(జనం సాక్షి) :** వందేమాతరం గీతం దేశ స్వాతంత్ర్య సమరానికి స్ఫూర్తినిచ్చిందని నేటికీ జాతీయ గౌరవాభిమానాలను నిలబెట్టే శక్తిగా ఉందని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు. వందేమాతరం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో వందేమాతరం స్వరముతో మార్మోగింది. విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని వందేమాతరం గీతాన్ని దేశభక్తి నినాదాలతో ఉత్సాహాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ కార్యదర్శి మధు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పూర్ణచందర్,బీజేపీ నాయకులు మొలుగు సంపత్,బోనగిరి రాంబాబు,పాపారావు, ఉదయ్ పాల్గొన్నారు.